**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.12-12-2018.**

# <u>కమీషనరేట్‌లో సెంట్రలైజ్డ్ వీడియో కాన్ఫరెన్స్ వ్యవస్థ ప్రారంభం</u>

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో శాఖాపరంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని విరివిగా ఉపయోగించడం ద్వారా నేరాలను కట్టడి చేసి ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందించేందుకు ఈ మధ్య కాలంలో పోలీస్ కమీషనర్ గారు పలు సంస్థాగతమైన వినూత్న మార్పులకు, నూతన సామాజిక చైతన్య విధానాలకు శ్రీకారం చుట్టి వాటిని అమలు పర్చడం ద్వారా సత్ఫలితాలు సాధిస్తూ ముందుకు వెళ్ళడం జరుగుతోంది.

ఈ నేపథ్యంలో పాలనాపరమైన ప్రగతిని సమీక్షించడం ద్వారా సత్ఫలితాలు పోలీస్ అధికారులు మరియు సిబ్బంది విధి నిర్వహణలో చురుగ్గా వ్యవహరించేందుకు ప్రజలకు పోలీసులు అందుబాటులో ఉంటూ పౌర సంబంధ సేవలు మరింత విస్తృతపర్చడానికి విజయవాడ పోలీస్ కమీషనర్ కార్యాలయంలో తొలిసారిగా సెంట్రలైజ్డ్ వీడియో కాన్ఫరెన్స్ యూనిట్ ప్రారంభించడం జరిగింది. ది. 12. 12. 18న ముఖ్య అతిథిగా విచ్చేసిన కృష్ణా జిల్లా కలెక్టర్ శ్రీ లక్ష్మీకాంతం ఐఏఎస్ గారు ఈ వీడియో కాన్ఫరెన్స్ వ్యవస్థను లాంచనంగా ప్రారంభించి, కొన్ని పోలీస్‌స్టేషన్ల ఎస్‌హెచ్‌ఓ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడటం జరిగింది. ఈ కాన్ఫరెన్స్ వ్యవస్థ జిల్లా యంత్రాంగం వారి సౌజన్యంతో ఏర్పాటు చేయడం జరిగింది.

నగరంలో 22 పోలీస్‌స్టేషన్లు పాటు ముగ్గురు డిసిపిలు మరియు కమీషనర్ కార్యాలయంతో కలిపి మొత్తం 26 యూనిట్‌లను కలుపుతూ ఈ సెంట్రలైజ్డ్ వీడియో కాన్ఫరెన్స్ విధానం అనుసంధానించబడి ఉంటుంది. ప్రత్యేకించి వీడియో కాన్ఫరెన్స్ సమీక్ష ప్రగతిని రికార్డింగ్ చేసుకునే సౌలభ్యంతో పాటు చాటింగ్, ఫైల్స్ షేరింగ్, లైవ్ పిపిటి షేరింగ్ తదితర సధుపాయాలు ఇందులో పొందుపర్చడం జరిగింది.

ఈ సందర్భంగా నగర పోలీస్ కమీషనర్ శ్రీ సి. హెచ్. ద్వారకా తిరుమలరావు గారు ముందుగా వీడియో కాన్ఫరెన్స్ వ్యవస్థ ఏర్పాటు గురించి చెప్పగానే స్పందించి అందుకు కావలసిన మౌళిక సధుపాయాలు కల్పించి తోడ్పాటునందించిన జిల్లా కలెక్టర్ గారికి విజయవాడ పోలీస్ శాఖ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. వివిధ అంశాలపై కమీషనర్ కార్యాలయంలో సమీక్షలు నిర్వహించే సమయంలో దూరప్రాంతాల్లో ఉన్న పోలీస్‌స్టేషన్ల అధికారులు కమీషనర్ కార్యాలయానికి ఫిజికల్‌గా రావడం వలన కొంతవరకు సమయం వృదా జరుగుతుందని, ఉన్న చోటునుండే వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించడం ద్వారా సమయం వృదా తగ్గడంతో పాటు ముఖ్యంగా దూర ప్రాంతంలో ఉండే పోలీస్‌స్టేషన్ పరిధిలో అత్యవసర పరిస్థితులు ఉత్పన్నం అయినప్పుడు పోలీస్ అధికారులు అందుబాటులో ఉండేందుకు ఆస్కారం ఏర్పడుతుందని, అలాగే వ్యవస్థ అత్యంత వేగవంతంగా మెరుగుపడేందుక ఈ విధానం కీలకపాత్ర పోషిస్తుందన్నారు.

కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ శ్రీ లక్ష్మీకాంతం ఐఏఎస్ గారు మాట్లాడుతూ... వీడియో కాన్ఫరెన్స్ విధానం వలన గతంలో మాదిరిగా అందరూ ఒకేచోట ఉండి ఫిజికల్‌గా సమీక్షలు నిర్వహించే పద్దతికి స్వస్థి పలికేందుకు ఆస్కారం ఏర్పడుతుందన్నారు. ప్రస్తుతం మారుతున్న సామాజిక అవసరాలకు అనుగుణంగా నూతన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని కృష్ణా జిల్లాలో విరివిగా ఉపయోగించడం ద్వారా చాలా ప్రగతి సాధించడం జరుగుతోందన్నారు. ఈ నేపథ్యంలో కృష్ణాజిల్లాలో 440 పాఠశాలలను డిజిటలైజ్డ్ చేయడం జరిగిందని, తద్వారా ఎన్నారైలు కృష్ణా జిల్లాలో పాఠశాలలను సందర్శించడం గర్వకారణంగా ఆయన పేర్కొన్నారు. రానున్న సాధరణ ఎన్నికల సందర్భంగా వివిధ ప్రభుత్వ శాఖలతో సమీక్షలు నిర్వహించేందుకు ముఖ్యంగా సజావుగా ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు వీడియో కాన్ఫరెన్స్ దోహదం చేస్తుందని ఆయన తెలియజేశారు.

కార్యక్రమంలో విజయవాడ క్రైమ్ డిసిపి శ్రీమతి బి.రాజకుమారి ఐపిఎస్, డిసిపిలు శ్రీ వెంకటప్పల నాయుడు ఐపిఎస్, శ్రీ డా॥గజరావు భూపాల్ ఐపిఎస్, ట్రాఫిక్ డిసిపి శ్రీ రవిశంకర్ రెడ్డి, సి.ఎస్.డబ్ల్యూ డిసిపి శ్రీమతి ఉదయ రాణి మరియు ఏడిసిపిలు, ఏసిపిలు తదితరులు పాల్గొన్నారు.

-- xx --